మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం । 18 । జులై । 2023 । పేజీలు : 6



## డీఎస్పీ జానికి రెడ్డికి సన్మానం

**మిర్యాలగూడ, జూలై 17 (మనం న్యూస్) :** హైదారాబాద్ సరూర్ నగర్ సీఐ గా పని చేస్తూ ఇటీవల ఎల్బీ నగర్ డీఎస్పీ గా పదోన్నతి పొందిన మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామానికి చెందిన సారెడ్డి జానికి రెడ్డిని సోమవారం స్వగ్రామంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజలకు నా వంతు సహయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో బీఆరెస్ గ్రామ అధ్యక్షులు సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మెన్ వెంకట్ రెడ్డి,స్నేహయూత్ సభ్యులు సత్యనారాయణ, శ్రీకాంత్ ,శోభన్



బాబు,మహేష్,సంధీప్,కిరణ్,వంశీ,బి,మహేష్,అశోక్,శశికుమార్,గుర్వయ్య,కోటేష్,ప్రశాంత్,హరీష్,గిరి,నవీన్,సుమన్,మహేంధర్,అనిల్,శివ తదితరులు పాల్గొన్నారు.

# జనం గుండెల్లో.. గుంటకండ్ల..!





- అభివృద్ధి మంత్రంతో ప్రజల్లో సుస్తిర స్థానం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాకు దశ.. దిశ.. కార్యచరుడు
- ఒంటి చేతిపై జిల్లాను నడిపిస్తున్న జగదీష్‌రెడ్డి
- తొమ్మిదేండ్లలో రూ.7 వేల కోట్లతో కళ్లకు కట్టినట్లుగా పురోగతి, సంక్షేమం
- అనూహ్య ప్రగతితో జిల్లా కేంద్రం మున్సిపల్ పట్టణంలో ఊహించని మార్పులు, చేర్పులు
- మంత్రిగా మర్చిపోలేని ఎత్తుకు ఎదగిన వైనం
- నేడు రాష్ట్ర విద్యుత్ శాఖమాత్యులు జగదీష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా.. మనం ప్రత్యేక కథనం

**సూర్యాపేట జూలై 16 మనం ప్రతినిధిః** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం...... తమ అధినేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఏవిధంగా అయితే పోరాటాన్ని సాగించి రాష్ట్రాన్ని సాధించిన.....స్వరాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా చేసేందుకు తనవంతు ప్రయత్నం చేస్తు వస్తున్నారో...... దానినే సూర్తిగా తీసుకుని ఉమ్మడి నల్లగొండ అభివృద్ధే ఆశయంగా 9 ఏండ్లుగా అహర్నిశలు కృషి చేస్తు జిల్లాను అభివృద్ధి పథంలో ముందంజలో నిలుపుతున్నాటంలో సందేహంలేదు...... రెండు పర్యాయాలు మంత్రిగా బాధ్యతలు స్వీకరించి, ముఖ్యమంత్రి కేసిఆర్ తనయుడు కేటిఆర్ ను పలుమార్లు ఉమ్మడి జిల్లాకు రప్పించి..... ఒప్పించి పేట అభివృద్ధికి నిధులు తీసుకురావ దంలో ఆయన కృషి ఎంతో గొప్పది....... సిఎం కేసిఆర్‌కు కేటిఆర్, హరిష్‌రావు, కవితల తర్వాత అలాంటి నమ్మకంతో జగదీష్‌రెడ్డి ఉండటం అతిశయోక్తికాదు........ ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కంచుకోటగా ఉండేది....... అలాంటి జిల్లా మొత్తాన్ని ఏకతాటిపైకి తీసుకుని వచ్చి....... ఉన్న 12 నియోజకవర్గాలలో గులాబి జెండాను రెపరెపలాడించిన జగదీష్‌రెడ్డి చాకచక్యం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయంశంగా మారింది...... సూర్యాపేట అసెంబ్లీ నుండి ప్రాతినిధ్యం వహించిన...... ఎందరో నాయకులలో..... మంత్రి జగదీష్‌రెడ్డి తన అభివృద్ధి మంత్రంతో ప్రత్యేక స్థానం ఏర్పచుకున్నాడు..... రూ. 7వేల కోట్లతో అభివృద్ధి పనులకు స్వీకారం చుట్టారు....... దీంట్లో ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రతి పక్షాల నుండి..... ఎన్ని వడిదుడుకులు ఎదురైనా....... అవేవి లెక్క చేయకుండా ఎన్నో సాహసోపేత నిర్ణయాలను తీసుకోవడంతో పాటు..... దానిని అమలు చేయడంలో మంత్రి దిట్ట....... ఉమ్మడి జిల్లా నాయకులు, కార్యకర్తలను పార్టీలో ఏకతాటిపైకి తేవడంలో మంత్రి జగదీష్‌రెడ్డి చాణిక్య నీతిని ప్రదర్శించారు....... తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదాద్రి పుణ్యక్షేత్రం పనులు వేగంగా పూర్తిచేయించడంలో మంత్రి గుంటకండ్ల ముఖ్య భూమిక పోషించ దనటంలో సందేహంలేదు........

2లో

## యాదవ యుద్ధ భేరీ సభను విజయవంతం చేయండిః వట్టె జానయ్య



**సూర్యాపేట టౌన్ జూలై 17 మనం న్యూస్ః** ఆగస్టు 13న హైదారాబాద్‌లో యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించబోయే యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ పిలుపు నిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఎన్ గార్డెన్‌లో యాదవ్ విద్యా వేదిక ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటిన నేటికి రాజ్యాధికారాన్ని అగ్రకులస్తులే పాలిస్తువస్తున్నారని, 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీలకు రాజ్యాధికారం దక్కడంలేదన్నారు. ఐక్యంగా యాదవులంతా పోరాటం చేసి జనాభా దమాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలలో ఎమ్మెల్యే స్థానాలు, పార్లమెంట్ స్థానాలు, రాజ్య సభ,ఎమ్మెల్సీ స్థానాల కొరకు పోరడాలని సూచించారు. యాదవులు పరిష్కారం కొరకు విద్యావేత్తలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అనంతరం ఆగస్టు నెలలో జరుగబోయే సభ గోడ పత్రికు ఆయన ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి రాష్ట్ర వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్, యాదవ సంఘం మహిళా నాయకురాలు ఊర రామ్మూర్తి గాయత్రి, నాయకులు మాంద్ర మల్లయ్య, బుడిగే మల్లేష్, సుంకరబోయిన రాజు, సురేష్, సైదులు, శ్రీనివాస్, శ్రీశైలం, వెంకన్న, నాగరాజు, తదితరులు పాల్గోన్నారు.

## భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



**సూర్యాపేట జూలై 17 మనం ప్రతినిధిః** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సూర్యాపేట జిల్లా పర్యాటన సందర్భంగా నూతన ప్రభుత్వ కార్యలయాలను ప్రారంభోత్సవం చేస్తున్న తరుణంలో సిఎం భద్రత ఏర్పాట్లను సోమవారం ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అధికారులతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్, నూతన కలెక్టరేట్, ఎస్పీ కార్యలయం, వైద్య కళాశాల, మార్కెట్ యార్డు, సభా ప్రాంగణం వద్ద సెక్యూరీటి ఏర్పాట్లను అదేవిధంగా సిఎం ప్రయాణించే రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లను చేయాలని, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రణాళిక ప్రకారం భద్రత చర్యలను తీసుకోవాలని సూచించారు. ఏలాంటి లోపాలకు అవకాశం లేకుండా జిల్లా యంత్రాంగం ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వర్‌రెడ్డ, రవి, సిఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గోన్నారు.

# జనం గుండెల్లో... గుంటకండ్ల...!









(మొదటి పేజీ తరువాయి)

అదేవిధంగా కాళేశ్వర జలాలను సూర్యాపేట జిల్లాకు అందించడంతో..... బీడు భూములుగా ఉన్న తుంగతుర్తి, సూర్యాపేటలాంటి ప్రాంతాలు నేడు పచ్చని పంటపోలాలతోరోడ్డుకు ఇరువైపులా దర్శనమిస్తున్నాయి..... జిల్లాలో వేల ఎకరాల సాగు విస్తీర్ణం పెరగటంతో పాటు ఆరుతడి పంటలు పెట్టేందుకు అన్నదాతలు ముందుకు రావడం, దీంతో ఆర్థికంగా రైతు బలోపేతం అయ్యారనటంలో ఎటువంటి అతిశయోక్తి కాదు....... అభివృద్ధి సంక్షేమంతో జనం గుండెల్లో జగదీషునికి ప్రజలలో సుస్థిర స్థానం ఏర్పచుకున్నారు..... అంతేకాకుండా తన తల్లి గుంటకండ్ల సావిత్రమ్మ స్మారకార్థం ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి....... ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తు వస్తున్నారు.......

**ఉమ్మడి జిల్లాను గులాబి మయంగా చేయడంలో తనదైనా మార్క్**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గులాబి పార్టీని బలోపేతం చేయడంలో తనదైనా పంథాతో మంత్రి జగదీష్‌రెడ్డి చక్రం తిప్పుతు పార్టీకి విజయాన్ని కట్టబెడుతూ వస్తున్నారు...... రాజకీయ ఎత్తుగడలో గుంటకండ్లకు సాటి ఎవరు లేరని చెప్పడంలో నిదర్శనమే ఉమ్మడి జిల్లాలో ఉన్న 12 నియోజకవర్గాలు బిఆర్ఎస్ పార్టీ గెలవడమే నిదర్శనం..... పట్టభద్రుల ఎన్నికల్లో పల్లారాజేశ్వర్‌రెడ్డిని తిరిగి ఎమ్మెల్సీగా గెలిపించుకోవడంతో పాటు నాగార్జున సాగర్, హుజుర్‌నగర్, ఇటివల జరిగిన మునుగోడు బైపోల్‌లో ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు పార్టీని గెలిపించడంలో కీలక పాత్ర పోషించారు...... ఎంతో మంది కాంగ్రెస్ పార్టీ దిగ్గజాలు ప్రతినిధ్యం వహిస్తున్న సెగ్మెంట్‌లలో గులాబి జెండా ఎగురవేసి అధినేత కితాబు పొందారు......

**పేటను జిల్లాగా చేయడంతో పాటు అభివృద్ధితో ప్రజల మన్ననలు.....**

సూర్యాపేటను జిల్లాగా మార్చి ఏడు సంవత్సరాలలో ఎంతో పురోభివృద్ధిని సాధించడంలో మంత్రి అహర్నిశలు కృషి చేశానడంలో సందేహంలేదు...... జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు, బాలబాలికలకు వేర్వేరు వసతి గృహాలు, భోజనం, టీచింగ్, హస్పటల్‌నిర్మాణం కొరకు రూ. 396 కోట్లు వెచ్చిందంతో పాటు నూతన కలెక్టరేట్ నిర్మాణానికి రూ. 56 కోట్లు, మినీ ట్యాంక్ బండ్ రూ. 10.50 కోట్లు, సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణానికి రూ. 19. 80, రూ. 7. 18 కోట్లు, ఎస్పీ కార్యాలయం రూ. 38. 50 కోట్లు, వంద పడకల ఆసుపత్రిని 300 పడకలుగా తీర్చిదిద్దడానికి రూ. 19.50 కోట్లు, విలీన గ్రామాలకు మిషన్ భగీరథ త్రాగేనీటికి రూ. 361 కోట్లు, జిల్లా కేంద్రమై ప్రజల పెరుగుదలతో ట్రాఫిక్ సమస్యను తీర్చేందుకు ప్రతి పక్షాల పార్టీల నుండి ఒడిదుడుకులు ఎదురైనా అవేవి లెక్క చేయకుండా పేట పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా రూ. 32.50 కోట్లతో, ఎస్వీ కళాశాల నుండి పిఎస్సార్ సెంటర్ వరకు 2.50 కిలో మీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేశారు. ఇలా ఎన్నో అభివృద్ధి పనులకు అవరోదాలు ఎదురైనప్పటికి సూమారు రూ. 1398.99 కోట్లు ఒక్క మున్సిపాలిటీ కేటాయించి జిల్లా కేంద్రం రూపు రేఖలే మార్చిన ఘనత మంత్రి జగదీష్‌రెడ్డికి దక్కుతుంనటంలో సందేహంలేదు.......

**సెగ్మెంట్‌లో గ్రూపు రాజకీయాలకు చెక్**

మంత్రి జగదీష్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సూర్యాపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి రాజకీయ వర్గాలు తావు లేకుండా తనదైనా శైలీలో పూర్తి స్థాయిలో సక్సెస్ అయ్యారు అదేవిధంగా ఉమ్మడి జిల్లాలోని అత్యధిక నియోజకవర్గాలలో బిఆర్ఎస్ పార్టీలో వర్గ విభేదాలు చాపకింద నీరులా కొనసాగుతున్న విషయం తెలిసిందే.... అయితే సూర్యాపేట సెగ్మెంట్‌లో మంత్రి తనదైన వ్యూహంతో వర్గాలకు తావులేకుండా చేయడంలో సఫలీకృతం అయ్యారు....... ఎప్పటికప్పుడు నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో సమావేశాలను నిర్వహిస్తు వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుంటు వాటిపరిష్కారానికి సలహాలు సూచనలు ఇస్తు అవసరమైతే స్వయంగా తానే పరిష్కరిస్తు అందరివాడిలా మన్ననలు పొందుతూ వస్తున్నారు..... అంతేకాకుండా నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ప్రతికూల ఇబ్బందులు ఎదురైనా తానున్నానంటు అందరికి సహాయ సహకారాలు అందిస్తు సెగ్మెంట్, ప్రజల్లో తనదైన వ్యక్తిత్వాన్ని చాటుకుంటున్నారు.....

## అంజలిపురంలో వైభవంగా గంగమ్మతల్లి జాతర

– రూ. 10లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
– జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి





**హుజూర్‌నగర్,జూలై17 ,మనంన్యూస్:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు జాతరలు ఆదర్శమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అంజలిపురం గ్రామంలో గంగమ్మతల్లి జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గంగమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు. వర్షాలు మంచి కురవాలని, పంటలు పండాలని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే ప్రాంతాలు, వర్గాల వారీగా జరిగే జాతరలకు ప్రభుత్వం ప్రాధాన్యత లభించిందన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన రూ. 10లక్షల సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ నారాయణరెడ్డి, ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, వార్డు మెంబర్లు శ్రీను, మాజీ ఎంపీటీసీ నాగునాయక్, మాజీ ఉపసర్పంచ్ రాజీవ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళభక్తులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలం

– మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి




**హుజూర్‌నగర్,జూలై17,మనంన్యూస్:**

రోజురోజుకి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని జాతీయ మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లిశ్వరి అన్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ జాతీయ మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీపార్క్ సెంటర్లో ధర్నా కార్యక్రమం చేపట్టి నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... ధరలను ఆదుపు చేయలేని ప్రభుత్వాలు అధికారంలో నుండి తప్పుకోవాలని పేద, మధ్య తరగతి ప్రజలు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల వలన అర్థాకలితో ఉంటున్నారన్నారు. తక్షణమే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ధరలను నియంత్రించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్యనాయకురాలు యల్లావుల ఉమ, లక్ష్మమ్మ, పుల్లమ్మ, మీరాబీ, ఫాతిమా, అక్కమ్మ, ఫర్వీన్, రేష్మా, జానకమ్మ, వెంకటమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో భక్తుల సందడి



**చింతపల్లి 17 (మనం న్యూస్):**ఆశాడమాసరం ఆమావాస్య సందర్భంగా చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్)లోని శ్రీశివ భక్త మార్కండేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం భక్తులతో కీటకీటలాడింది. ఈ మేరకుఆలయంలో ప్రధానార్చుకులు కులకర్ణి మంజునాథ్‌శర్మ ఆధ్వర్యంలో దేవాలయంలో శివునికి అభిషేక, అర్చనకార్యక్రమాలు చేశారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఆలయకమిటీ ఛైర్మన్ పున్న సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు దువ్వ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కర్నాటి గణేష్, బీఆర్ ఎస్ జిల్లా యువజన నాయకులు అంకం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకట్ రెడ్డి

.....సీఎం కేసీఆర్ ప్రగతి సాధ్యం

**చింతపల్లి జూలై 17(మనం న్యూస్):** చింతపల్లి మండలం కుర్మేడ్(ప్రశాంతిపూరి తండా) కు చెందిన కేతావత్ ఆలేఖ్య పాండు నాయక్ కుమారుడికీ పట్టు వస్త్రలంకరణోత్స వానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొని సోమవారం చిన్నారు లను ఆశీర్వది ంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ......అన్నీ వర్గాల ప్రజల సంక్షేమం సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి దేశ చరిత్రలో అగ్రగామిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతిపూరి తండా సర్పంచి కతావత్ బంగారి జగన్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు కేతావత్ శ్రీనునాయక్, నక్కనమోని పరమేష్‌యాదవ్, శ్రీను, అలంపల్లి శ్రీను, సీమర్ల శ్రీను యాదవ్, బాలజీనాయక్, రాము, మల్లేష్ పాల్గొన్నారు.



# చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



**చిట్యాల, జులై 17(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణం లో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కుక్కల నవనీత మోహన్ 200 మంది తన అనుచరులతో కలిసి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య కుక్కల నవనీత మోహన్ కు బీఆర్ఎస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గ్యార ఇస్తారి ,అమరోజు మదన్, కుక్కల శ్రీను, పిడుగు శ్రీకాంత్ రెడ్డి, కదారి సత్యనారాయణ, బాకీ నాగరాజు జిట్టా సాయి,బోడ దినేష్,ఎం డి నయిమ్, బోడ రామ్,కోనేటి యాదయ్య, చింతకాయల మహేష్, అమరోజు మధుసూదన్, మేడి నర్సింహ, శంకర్,జిట్టా శ్రీధర్, జిట్టా చిన్న సాయి,అమరోజు వెంకన్న లతో కలిసి 200 మందికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కుక్కల నవనీత మోహన్ మాట్లాడుతూ ఈ రోజు నుండి పార్టీ పటిష్టతకు,వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆవుల అయిలయ్య యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పాక్స్ వైస్ చైర్మన్ మెండే సైదులు,కౌన్సిలర్ లు జిట్టా పద్మ బొందయ్య, కోనేటి క్రిష్ణ, బెల్లి సత్తయ్య, పొన్నం లక్ష్మయ్య బీ ఆర్ ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు,జిట్టా చంద్రకాంత్, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి, చిట్యాల లారీ అసోసియేషన్ అధ్యక్షులు జిగిని బిక్షంరెడ్డి ,సిలివేరు శేఖర్, దాసరి నరసింహ చిత్రగంటి ప్రవీణ్, యాకరి నరేందర్ , గోలి భాస్కర్ ,చిత్రగట్టి నాగరాజు ,యాసిన్, పాల్గొన్నారు.

# రైతులకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి




**మునుగోడు, జులై 17 (మనం న్యూస్) :** రైతులకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పులిపలుపుల గ్రామంలో రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగం పై కక్ష సాధింపుతో 3 గంటల కరెంటు సరిపోదు అనడం సిగ్గుచేటు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈద మల్లమ్మకు నివాళులర్పించిన మాలమహానాడు నాయకులు



**మునుగోడు, జులై 17 (మనం న్యూస్):** మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవీ గూడెం గ్రామానికి చెందిన మునుగోడు మండల కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు మాత్నమూర్తి ఈద మల్లమ్మ 80 (సంవత్సరాలు) సోమవారం రోజు మృతి చెందారు..జాతీయ మాలమహానాడు మండల కమిటీ నాయకులు మల్లమ్మ పార్థివదేహనానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జాతీయ మాలమహానాడు నాయకులు పెరుమాళ్ల ప్రమోద్ కుమార్ ప్రధాన కార్యదర్శి బెల్లం బాల శివ రాజు మునుగోడు మండల అధ్యక్షుడు చలిచీమల యాదగిరి ఉపాధ్యక్షుడు అద్దంకి రామలింగయ్య భేరి రవీందర్ సహాయ కార్యదర్శి సంకు యాదయ్య వార్డ్ మెంబర్ ఈద రాములు చందూరు అధ్యక్షుడు మేడిపల్లి లక్ష్మణ్ ఈద రాము ఈద పవన్ ఈద సైదులు అద్దంకి అంజయ్య బొల్లు రామలింగయ్య, ఈద పెంటయ్య, సుదర్శన్, ప్రవీణ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



**నాగార్జునసాగర్, జులై 17(మనం న్యూస్):** సోమవారం నాగార్జునసాగర్, హిల్ కాలనీ లో కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది వ్యక్తి కృష్ణా నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే నాగార్జునసాగర్ హిల్ కాలనీకి చెందిన నాగార్జున రెడ్డి వయసు 50 సంవత్సరాలు మనస్థాపంతో నాగార్జునసాగర్ కొత్త వంతెన పై నుంచి రిజర్వాయర్ లోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని అతని కుటుంబ సభ్యులు తెలియజేశారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా కమలా నెహ్రూ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**మునుగోడు, జులై 17 ( మనం న్యూస్) :** మండల పరిధిలోని రావిగూడెం గ్రామానికి చెందిన బోల్లు హర్షిత్ (20) శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకున్నాడు గమనించిన కుటుంబ సభ్యులు హాస్పిటల్ కి తరలించారు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.

## జిపి కార్మికుల సమ్మెకు టిడిపి సంఘీభావం



**పెద్ద అడిశర్లపల్లి, జులై 17(మనం న్యూస్):** పి.ఏ.పల్లి మండల గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జీ వస్కుల కృష్ణయ్య వారికి మద్దతు ఇచ్చారు 12 రోజులుగా సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం సమ్మె నివారణ చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గం అని ఆయన అన్నారు. గ్రామపంచయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్మికులను పర్మినెంట్ చేయాలి వారికి కనీస వేతనాలు,చట్టబద్ధ హక్కులు ప్రమాదబీమా, హెల్త్ కార్డులు ఇచ్చి కార్మికులకు అండగా ఉండాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది లేకపోవడంలో గ్రామాలలో పారిశుద్ధ కార్యక్రమాలు నిలిచిపోయాయి ఈ వర్షాకాలంలో వచ్చే సీజనల వ్యాధులు ప్రజలపై ప్రభావం పడకుండా వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సీత రాములుయాదవ్, చింతకాయల సైదయ్య ముదిరాజ్, దక్న నాయక్, జీడయ్యా ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమంగా తగ్గుతున్న సాగర్ జలాశయ నీటిమట్టం..



**నాగార్జునసాగర్ జులై 17 మనం న్యూస్:** నాగార్జునసాగర్ రిజర్వాయర్ నీటిమట్టం రోజురోజుకీ క్రమంగా తగ్గుతుంది గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం నీటి నిల్వ శాతం అనేది గణనీయంగా పడిపోయింది. ప్రస్తుత జలాశయ నీటి మట్టం సోమవారం సాయంత్రానికి గరిష్ట నీటిమట్టం 590 కి గాను 518.10అడుగులకు చెరుకుంది. మొత్తం జలాశయ నీటి నిల్వ సామర్థ్యం 312.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం 145.8 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. ప్రస్తుతం లెఫ్ట్ కెనాల్ నుంచి 4481 క్యూసెక్కుల నీటిని తాగునీటి అవసరాలకు విడుదల చేస్తున్నారు. అదేవిధంగా ఎస్ఎల్బీసీ ఏఎమ్మార్పీ నుంచి 1350 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మెయిన్ పవర్ హౌస్ నుంచి ఎటువంటి విద్యుత్ ఉత్పాదన జరగటం లేదు. మొత్తం అవుట్ ఫ్లో 5831 క్యూసెక్కులు కాగా ఎటువంటి ఇన్ ఫ్లో లేదు.

## అనారోగ్యంతో సర్పంచ్ మృతి ..



**చింతల పాలెం, జులై 17 (మనం న్యూస్):** గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వజినే పల్లి సర్పంచ్ నరాల బాల భాస్కర్ రెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రిలో సోమవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో మృతి చెందాడు...మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనతో వజినేపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## డీడీలు కట్టిన ప్రతి యాదవునికి గొర్రెల పంపిణీ చేయాలి



**వేములపల్లి, జులై 17 ( మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత గొర్రెల పంపిణీలో భాగంగా డీడీలు కట్టిన ప్రతి యాదవునికి గొర్రెలను లేదా నగదును బదిలీ చేయాలని సిపిఎం జిల్లా నాయకుడు రొండి శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని బుగ్గ బాయ్ గూడెం గ్రామంలో ఆయన మాట్లాడుతూ గొర్రెల పంపిణీ కోసం అప్పులు చేసి డీడీలు కట్టిన యాదవ సోదరులకు గొర్రెలను పంపిణీ చేయాలని లేనిపక్షంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తామని దీనికి కలెక్టర్ సంబంధిత వైద్యాధికారి పూర్తి బాధ్యత వహించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట శీను, సంపత్ సైదులు, నాగరాజు, శ్రీనివాసరెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మీ వెంటే నేనుంటా :డాక్టర్ అంజి యాదవ్

## డంపింగ్ యార్డ్ వలన అనారోగ్యం పాలవుతున్న వెంకట్రాంపురం గ్రామస్తులు

**అనంతగిరి, జూలై 17 (మనం న్యూస్) :** నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మీ వెంటే నేనుంటానని మీకు తోడుగానే ఉంటానని అన్నారు. సోమవారం 4వ రోజు మన ఊరుకు మన గడపకు మన అంజన్న కార్యక్రమం అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం వెంకట్రాంపురం పాత గోల్ తండా కొత్త గోల్ తండా వసంతపురం వాయిలసింగారం గ్రామాలలో నిర్వహించారు. ముందుగా వెంకట్రాంపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ అంజి యాదవ్ మాట్లాడుతూ వెంకట్రాంపురం గ్రామంలో డంపింగ్ యార్డ్ వలన నీరు కలుషితమయి గ్రామం లో ఉన్న ప్రజలు అనారోగ్యాలకు గురి అవుతున్న సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలం చెందారని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ కార్మికులు 12 రోజుల నుంచి సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారి పై చవితి తల్లి ప్రేమ చూపుతూ వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చటంలో వెనకడుగు వేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో నన్ను ఆదరించాలని ప్రజలను కోరారు గ్రామ గ్రామాన ఆదరాభిమానాలతో స్వాగతం పలుకుతున్న మండల



ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశినేని,తోట కమలాకర్,వెంకటేష్ బాబు,నవీన్,కతిమాల వెంకన్న,వీరలక్ష్మి,శ్రీవాణి,బండి గోపి,సాయి గోపి,నవీన్,అభినవ్,పవన్,నందు,చంటి పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందజేసిన దైద రవీందర్



**నకిరేకల్, జూలై 17,(మనం న్యూస్):** నకిరేకల్ మండలం మంగలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ గుడి నిర్మాణానికి కాలనీ పెద్దమనుషులకు పదివేల నూటపదహార్లు(10,116/-) విరాళం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సందినేని వెంకటేశ్వర్రావు,మాజీ ఉపసర్పంచ్ కందికంటి జానయ్య,కందికంటి వెంకన్న, నకిరేకంటి అంజయ్య, వెంకన్న ,ప్రభాకర్,మాద నాగయ్య,ఎల్లయ్య, యాదగిరి,రాజశేఖర్, మహేష్ , మాచర్ల వెంకన్న, మారయ్య,శంకర్,మహేష్, జానయ్య,అంజయ్య,యం.డి యూసుఫ్,అబ్దుల్ మజీద్, వంటిపాక సతీష్,పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జేబు దొంగ రిమాండ్..!



**మిర్యాలగూడ జులై 17 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా అవంతీపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణ స్వీకార మీటింగ్ లో దొంగతనం చేసిన ఓ జేబు దొంగను రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలోని నందిగామ కు చెందిన దాసరి బాజీ కూలీ పనులను చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడన్నారు. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదీన జరిగిన మార్కెట్ కమిటీ పాలక వర్గ మీటింగ్ కు వెళ్లిన సదరు బాజీ రూ. 8 వేలను చోరీ చేసినట్లు చెప్పారు. ఈ సొత్తును స్వాధీనం చేసుకొని నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు చెప్పారు. ఈ సమావేశంలో సీఐ సత్య నారాయణ, ఎస్ఐ నర్సింహులు తదితరులున్నారు.

## మంత్రి జగదీష్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలి

### ప్రత్యేక పూజలు చేసిన సంజయ్ దాస్ గౌడ్

**చిట్యాల, జులై 17(మనం న్యూస్ ):** జులై18వ తేదీన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా.. బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు, మంత్రి జగదీష్ రెడ్డి ముఖ్య అనుచరుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ జగదీష్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ వేములవాడ రాజన్న గుడిలో రుద్రాభిషేకం చేసి కోడె మొక్కును ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వం లో ఉమ్మడి నల్లగొండ జిల్లా ను అభివృద్ధి పథంలో మంత్రి జగదీష్ రెడ్డి నడిపారు అన్నారు.. మెడికల్ కాలేజీలు, యాదద్రి థర్మల్ ప్లాంట్, ప్రజల సౌకర్యార్థం గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం మంత్రి జగదీష్ రెడ్డి ఏనలేని



కృషి చేశారు అన్నారు. వచ్చే ఎన్నకల్లో సీఎం కేసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారథ్యంలో మంత్రి జగదీశ్ రెడ్డి నాయత్వంలో జిల్లాల్లో బి ఆర్ ఎస్ పార్టీ అన్ని ఎమ్మెల్యే స్థానాలను అత్యధిక మెజారిటీతో గెలుపొందడం కాయం అన్నారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు వెల్దుర్తి రాజు చారి, అరూరి కృష్ణ ఉన్నారు.

## భువనగిరి శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు





**భువనగిరి, జూలై 17 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ సీఐ పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరిగింది. మరియు అన్నదాత మహేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ కాలేరు లక్ష్మణ్, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల భిక్షాటన



**గుండాల, జూలై 17(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గత 12 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తీర్చాలంటూ సమ్మె చేపట్టారు సోమవారం రోజున మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు భిక్షాటన చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలని అవి అమలు చేసేంతవరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో యామగాన్ని గోపాల్ బూడిద రాములు పరుశరాములు మల్లయ్య రామకృష్ణ రేణుక చంద్రయ్య శ్రీను మల్లయ్య గిరిబాబు భాను ఇందిరా అనిత ఎల్లయ తదితరులు పాల్గొన్నారు

## టిడిపి బీసీ నేతలను సన్మానించిన లక్ష్మీనారాయణ

**నల్గొండ, జులై 17 (మనం న్యూస్ ) :** నల్గొండ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ గా ఎన్నికైన ఎల్వి యాదవ్ గారికి, నల్గొండ పార్లమెంటు అధికార ప్రతినిధి శ్రీ కూరేళ్ల విజయ్ కుమార్ , నల్లగొండ పట్టణ పార్టీ అధ్యక్షులు శ్యంద వెంకటేశ్వర్లు గారికి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీసీలు ఐక్యంగా ఉండి బీసీలకు రావాల్సిన వాటాను రాజకీయపరంగా సాధించుకొని బీసీల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరినారు. టీడీపీ నల్లగొండ నియోజక వర్గ ఇన్చార్జి ఎల్ వి యాదవ్ గారు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం వారు సన్మానం చేసినందుకుగాను వారికి ధన్యవాదాలు తెలుపుతూ వారు మా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీసీల అభివృద్ధికి తోడ్పడుతామన్నారు.తెలుగు దేశం పార్టీ నందమూరి తారక రామారావు గారు, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో యువతకు,బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి, రాజకీయ, సామజిక న్యాయం కోసం కృషి చేయడం జరిగింది అని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా తెలుగుదేశంపార్టీ వారి అభివృద్ధికి కృషి చేయుటకు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిసి ఉద్యోగుల సంఘము అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ , యువజన సంఘము జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్న, కార్యదర్శి వడ్డెబోయిన సైదులు, బత్తుల శ్రీనివాసులు, బక్కతట్ల వెంకన్న ,సదశివ,కల్లూరి సత్యం గౌడ్, పగిల్ల కృష్ణ, తిరుపతయ్య,కంభంపాటి శంకరదుర్గ, వల్లకీర్తి శ్రీనివాస్,చిలుకురి శ్రీను,భరత్,రుద్ర లక్ష్మినారాయణ,భద్రయ్య,అంజయ్య తదితరులు పాల్గొన్నారు



## గ్రామపంచాయతీ కార్మికుల బైక్ ర్యాలీ



**చండూరు, జూలై 17 (మనం న్యూస్ ):** గ్రామపంచాయతీ కార్మికుల మల్టి పర్పస్ విధానం రద్దు కోరుతూ 12వ రోజు సమ్మెలో భాగంగా సిఐటియు మరియు గ్రామపంచాయతీ యూనియన్ ఆధ్వర్యంలో బంగారిగడ్డ గ్రామము నుండి చండూరు వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. బైక్ ర్యాలీలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ మరియు సిఐటియు అధ్యక్షుడు మొగుదాల వెంకటేశం, గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షుడు ఏర్పుల సైదులు, కార్యదర్శి నాంపల్లి శంకర్ మరియు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల పట్ల వివక్షత తగదు

## –కొనసాగుతున్న గ్రామపంచాయితీ కార్మికుల రిలేనిరాహార దీక్షలు

**హుజూర్‌నగర్/గరిడేపల్లి,జూలై17,మనంన్యూస్:** గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా నాయకులు శీలం శ్రీను, కేవిపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపిఅన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు సోమవారంకు 12వ రోజుకు చేరాయి. ఈ దీక్షలలో జీపీ కార్మికులు నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు పాల్గొన్నారు.

**గరిడేపల్లిలో...** మండల కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మోకాళ్ళపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ దీక్షలకు కేవిపీఎస్ మద్దతు ప్రకటించి ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యద ర్శి కోట గోపి మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మికులకు రూ. 26వేలు కనీస వేతనం ఇవ్వాలని, ప్రమాధభీమా రూ. 10లక్షలు ఇవ్వాలని, జీవో నెంబర్ 51ని రద్దు చేయాలని, కార్మికుడు చినపోతే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవిపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వర్‌రావు, సీఐటీయూ నాయకులు ఎస్‌కే. యాకూబ్, దోసపాటి భిక్షం, మచ్చ వెంకటేశ్వర్లు,జీపీ కార్మికులు గోపగారి సత్యం, రమేష్, సైదులు, జానయ్య, ఇసాక్, మౌలానా, గోపి, లింగమ్మ, కనకమ్మ, నాగమణి, నాగేంద్ర, వెంక న్న, నర్సిరెడ్డి, గోపయ్య, ముత్తయ్య, సైదులు, నర్సింహ పాల్గొన్నారు.





## వైద్యం రంగంలో విప్లవాత్మకమైన మార్పు

**సూర్యాపేట జూలై 17 మనం ప్రతినిధి:**



ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత, మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సూర్యాపేటను జిల్లా మార్చడం శుభపరిణామని ఐఎంఎ సూర్యాపేట మాజీ అధ్యక్షుడు డా. కవిసాగర్ అన్నారు. నేడు మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వైద్య రంగం పురోగతికి మంత్రి చేసిన సేవలను కొనియదారు. ముఖ్యంగా 100 పడకల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా మార్చడం, ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 75 మంది వైద్యులు ఉండగా నేడు 575 మంది వివిధ రకాల వైద్య సేవలను ప్రజలకు అందిస్తున్నారని, మంత్రి చోరువతో పేట జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలను నిర్మించడం చారిత్రాత్మక ఘనత అని, అంతే కాకుండా మాత శిశు కేంద్రాన్ని, డయాలసిస్ కేంద్రాన్ని, మహి ళామణులకు పలు రకాల పరీక్షలను ఉచితంగా చేయించడంలో ఆయన పాత్ర ఎంతో ఉందని, నిరుపేదలు దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవఖానాలను ఏర్పాటు చేయడం వలన ఎంతో మందికి వారికి దగ్గరలోనే ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో క్వారైంటైన్‌లో ఉన్న పెషంట్లను కాపాడేందుకు వైద్యులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్యాన్ని అందించారని, కరోన సమయంలో ఎంతో మంది వైద్యులు మరణించడం జరిగిందని, అంతేకాకుండా ప్రశాంతమైన వాతరణంలో నేడు పేటలో పాలన సాగిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుభకాంక్షలు తెలుపుతున్నాని డా. కవిసాగర్ అన్నారు.

## సైబర్‌నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**తిరుమలగిరి జూలై 17 మనం న్యూస్:** సైబర్‌నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ రామన్‌పిల్లి అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే సమాచారంతో ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనుమానం కలిగిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాధు చేయాలని అన్నారు.

## హెల్త్‌పై ఆసుపత్రిలో ఉచిత ఆరోగ్య సేవలు

**సూర్యాపేట టౌన్ జూలై 17 మనం న్యూస్:**

జిల్లా కేంద్రంలోని హెల్త్‌పై ఆసుపత్రిలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా నేడు ఉచిత ఆరోగ్య సేవలను అందించనున్నట్లు యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా ఆరోగ్య శిబిరంలో ధీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు చరవాణి 9949641757 సంఖ్యను సంప్రదించాలని కోరారు.

## గురుకులాల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

### – ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

**నల్గొండ, జులై 17 (మనం ప్రతినిధి ) :** తెలంగాణ రాష్ట్రం లోని గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మూడు దశల పోరాట కార్యక్రమాలలో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్ వద్ద టియస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా గురుకులాల ఉపాధ్యాయుల జిల్లా కన్వీనర్ జి. రాంబాబు అధ్యక్షతన జరిగిన లినిరసన దీక్షలు చేయడం జరిగింది. ఈ నిరసన దీక్షకు గురుకుల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారు పాల్గొని గురుకుల ఉపాధ్యాయుల దీక్షలకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్యకు విజయవంతమైన నమూనాగా ఉన్నాయని, ఈ విజయాల వెనుక గురుకులాల ఉపాధ్యాయుల శ్రమ, అంకితభావం ఎంతో ఉందని తెలియజేసారు. అయినా ఉపాధ్యాయులకు శ్రమకు తగిన వేతనం గానీ, కష్టానికి తగిన గుర్తింపు లభించడం లేదన్నారు. ఉపాధ్యాయులు శారీరక శ్రమతో పాటు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. గురుకులాల అన్ని సొసైటీలలో ఏకరూప పరిపాలన అమలు చేయాలని, అన్ని సొసైటీల బోధన సమయాన్ని ఒకే విధంగా ఉండేలా మార్చాలని, అన్ని గురుకులాల్లో బదిలీలు–పదోన్నతులు వెంటనే చేపట్టాలని, కేర్ టేకర్, డిప్యూటీ వార్డెన్ లను ప్రత్యేకంగా నియమించి ఉపాధ్యాయులను నైట్ డ్యూటీ ల నుంచి మినహాయించాలని, కాంట్రాక్టు, గెస్ట్, పార్ట్ టైం, ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులకు బేసిక్ పే మరియు 12 నెలల వేతనం కల్పించాలని, సిఆర్టి ల సర్వీస్ రెగ్యులర్ చేయాలని, అన్ని గురుకుల విద్యాలయాలకు శాశ్వత భవనాలు, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎం రాజశేఖర్ రెడ్డి, జి నాగమణి పాల్గొని గురుకులాల ఉపాధ్యాయుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గురుకులాలలో నాణ్యమైన విద్యకు దోహదపడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు , ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి, గురుకులాల నుండి రాధా, శివ, శశిధర్, జ్యోతి బాబు, సంజయ్ కుమార్, మధు, నాగరాజు, ఉపేందర్, సునీల్, వెంకట్, ప్రసాద్ మరియు టీఎస్ యుటిఎఫ్ జిల్లా, మండల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయుల బదిలీలు షెడ్యూల్‌ను విడుదల చేయాలి



**సూర్యాపేట టౌన్ జూలై 17 మనం న్యూస్:** ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన విడుదల చేయాలని టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సిహెచ్ రాములు అన్నారు. సోమవారం స్థానిక వాణిజ్య భవన్ చౌరస్తాలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... గురుకులాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నాలుగు దశల పోరాటాలు జరుగుతున్నాయని, అన్ని రకాల యాజమాన్యాలలో ఒకే రకమైన పరిపాలన అమలు చేయాలని, టిఎస్ ఆర్ఈఐఎస్, జ్యోతిబాపులే బిసి గురుకులాలలో బోధనా సమయాన్ని ఇతర సోసైటిలలో మాదిరిగా ఉదయం 9 గం. నుండి సాయంత్రం 4.30 గం. వరకు ఉండే విధంగా మార్చాలని, అన్ని సోసైటిలలో నెల మొదటి తేదిన వేతనాలు ఇవ్వాలని, ఆరోగ్య కార్డులు, పారిటీ స్కేల్, మెడికల్ రియంబర్స్‌మెంట్, వంటి సౌకర్యాలను అందజేయాలని పేర్కొన్నారు. ఆదివారం, పండుగ సెలవుల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వీక్లీ ఆఫ్ వర్తింపజేయాలనిఅన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కోశాధికారి వెంకటయ్య, యాకయ్య, నాగేశ్వరావు, వెంకన్న, దామోదర్, కృష్ణమూర్తి, రాములు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్‌తో రైతన్నల జీవితాల్లో వెలుగులు

**పెద్ద అడిశర్లపల్లి, జూలై17(మనం న్యూస్) :** పి.ఏ.పల్లి మండలం అంగడి పేట ఎక్స్ రోడ్డు లో రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ–రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్దే తెలంగాణలో ఉచిత విద్యుత్ను రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నది వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర ఆ పార్టీది 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి రైతన్నల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు.సోమవారం తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ పై ఖ్కఇఇ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ 'కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలపై' బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ గారి పిలుపు మేరకు పిఏ పల్లి మండలం గుడిపల్లి రైతు వేదికలో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ......రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్దే తెలంగాణలో ఉచిత విద్యుత్ను రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నది అని ఆయన తెలిపారు.వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర ఆ పార్టీది తెలంగాణ రైతులకు 24 గంటల ఉచిత కరెంటు దండగ' అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కోరారు.రైతులతో పెట్టుకున్న వాళ్లకు డిపాజిట్లు కూడా రావని రైతులను వ్యతిరేకించే కాంగ్రెస్కు వచ్చే ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి అని ఆయన అన్నారు రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం సాగు నీరు, నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలోనే రైతులు మంచి పంటలు పండిస్తూ సుఖ సంతోషాలతో ఉన్నారని స్పష్టం చేశారు.రేవంత్రెడ్డి చేసిన ప్రకటనను వెంటనే వెనక్కి తీసుకోవాలి.అది దుర్మార్గమైన ఆలోచన అని ఆయన తెలిపారు.చెరువులు నింపుతూ.. అలుగులు పారిస్తూ.. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై చౌకబారు విమర్శలు చేస్తున్నరేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి తక్షణమే క్షమాపణ చెప్పాలి.వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలంటున్న రాబందులు కాంగ్రెస్,బీజేపీలను బొందపెడదాం అని ఆయన అన్నారు.ఉచిత విద్యుత్ ఎత్తివేతకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్పై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతన్నల ఆగ్రహ జ్వాలలో ఉన్నారు



అని ఆయన అన్నారు.24 గంటల కరెంటిచ్చి సాగును సీఎం కేసీఆర్ గారు పండుగగా మార్చితే.. ఈ కాంగ్రెసోళ్లు రైతుల పొట్ట కొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నాడు కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం దండగ ఉంది అని ఆయన తెలిపారు.నేడు బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయం పండుగ మారింది అని ఆయన అన్నారు.కాంగ్రెస్ అంటేనే కటిక చీకటి అని ఆయన అన్నారు.రైతులకు 3 గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్ పార్టీని బొందపెడదాం.. కేసీఆర్ రైతు రాజ్యాన్ని కొనసాగిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ రైతుల్ని చంపుకుతినే రాబందని మరోసారి తేలిపోయిందన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అవసరం లేదని కాంగ్రెస్ చేసిన ప్రకటన ఆ పార్టీ రైతు వ్యతిరేక వైఖరికి నిదర్శనమన్నారు.24 గంటల కరెంట్ రద్దు చేసి... 3 గంటల కరెంట్ మాత్రమే ఇస్తామని చెప్పడం కాంగ్రెస్ దుష్ట విధానాలకు పరాకాష్ఠ అన్నారు.తెలంగాణ రైతుకు ఉచిత విద్యుత్ ఊపిరిలాంటిదని,తెలంగాణ రైతాంగానికి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు.కాంగ్రెస్ కాలంలో తెలంగాణ రైతులు పడ్డ కష్టాలు..అనుభవించిన బాధలను తెలంగాణ ఎన్నటి మర్చిపోదన్నారు. కాంగ్రెస్ కాలంలో కరువులు.. కన్నీళ్లు.. కటిక చీకట్లు.. అప్పులు.. ఆత్మహత్యలతో అన్నదాతలు అరిగోస పడ్డారన్నారు.. కరెంట్ రాకడ.. ప్రాణం పోకడ తెలియదన్నట్టుగా ఆనాడు విద్యుత్ కోతలతో చాలీ చాలని 3 గంటల నాసిరకం కరెంట్ తో రైతులు నరకం అనుభవించారన్నారు. కాలిపోయే మోటర్లు.. పేలిపోయే ట్రాన్స్ఫార్మర్లతో ఎండిన పంటలు.. రైతుల ధర్నాలు.. సబ్ స్టేషన్లపై దాడులతో పరిస్థితులు దారుణంగా వుండేవని, అలాంటి దుర్భరమైన పరిస్థితులు గత 9 ఎళ్లుగా మారిపోయాన్నారు. ఒక్క కరెంటే కాదు నాడు కాంగ్రెస్ హయాంలో ఎరువుల్ని పోలీస్ స్టేషన్లలో పెట్టి అమ్మే దుస్థితి ఉండేదని, కిలోమీటర్లు దూరం క్యూలైన్లలో చెప్పులు.. లాఠీచార్జీల దృశ్యాలే కాంగ్రెస్ పాలనా పాడుకాలంలో ఉండేవన్నారు. కాంగ్రెస్ కల్తీ పాలనలో రైతులకు దొరికింది కల్తీ విత్తనాలు.. కల్తీ పురుగు మందులే అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతాంగాన్ని వదులుకున్నది తప్ప.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి,ఖ్కఇఖీ చైర్మన్ వెలుగురి వల్లపు రెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి నర్సింహ,స్థానిక సర్పంచ్ శీలం శేఖర్ రెడ్డి,ఖ్కఇఖీ వైస్ చైర్మన్ శిరసనవడా శ్రీను,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మునగాల అంజి రెడ్డి,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తోటకురి పరమేష్,ఎర్ర యాదగిరి,బోయ సుధాకర్ రెడ్డి,బొడ్డుపల్లి అచ్యుత్, మహేందర్,గోవింద్,లచ్చి రెడ్డి,రమావత్ చందు,రంగా రెడ్డి,నిరంజన్,బొడ్డుపల్లి కృష్ణ వివిధ గ్రామాల రైతులు,పార్టీ కార్యకర్తలు, సర్పంచులు,ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తం సేకరణ

**ఆత్మకూర్(ఎం), జూలై 17(మనం న్యూస్):** ఆత్మకూరు మండల కేంద్రం లో సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరం లో 80 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శిబిరం ప్రారంభించారు. మరియు సిపిఆర్ అవగాహన సదస్సు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం మహా గొప్పదని ఆ రక్తం తో మనకు తెలియకుండానే ఇతరులకు ప్రాణదానం చేసినవారం అవుతామని, రక్తదానానికి ముందుకు వచ్చిన దాతలను కొనియాడారు. గుండె అరెస్టు గురించి సిపిఆర్ శిక్షణ అందరికి అవసరమని శిక్షణ ఇచ్చిన మోత్కూరు డాక్టర్ ను అభినందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్లడ్ బ్యాంక్ టీం రక్త సేకరణ చేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా. లక్ష్మి నర్సింహారెడ్డి అధ్యక్షత వహించారు. మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పూర్ణచందర్ రాజు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏసిపి చౌటుప్పల్, ఎంపిడిఓ ఆత్మకూరు, ఎస్ ఐ ఆత్మకూరు, సర్పంచ్



నగేష్, ఎంపిటిసి కవిత, రెడ్ క్రాస్ సొసైటీ డైరెక్టర్ లు ఎస్ ఎన్ చారి, బిక్షపతి, శంకర్ రెడ్డి, నాతి బిక్షపతి నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు శంతన్ రాజు, కార్యదర్శి మురళీ కృష్ణ, నరేష్, క్యాంపు చైర్మన్ అజీం కార్యదర్శి శ్రీనివాస్ ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**భువనగిరి, జూలై 17 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం భువనగిరి మండలానికి చెందిన 26 మందికి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, జడ్పిటిసి సుబ్బారు బీరు మల్లయ్య చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని, అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ కంచి మల్లయ్య, మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్, బిఆర్ఎస్ నాయకులు పుట్ట వీరేశం, నల్లమాస సత్యనారాయణ గౌడ్, కంకల కిష్టయ్య, జమ్ముల రమేష్, తోటకూరి పరమేష్, సర్పంచులు చిన్నం పాండు, ఈర్ల పుష్ప కృష్ణ, గ్రామశాఖల అధ్యక్షులు



దంతూరి సత్యనారాయణ గౌడ్, రాసాల శేఖర్ యాదవ్, బాత్క అశోక్ యాదవ్, పాశం మహేష్, పైళ్ల దేవేందర్ రెడ్డి, రేపాక యాదగిరి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ ధీరుడు గాదరి కిషోర్



**తుంగతుర్తి జూలై 17 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసిన ఉస్మానియా యునివర్సిటీ ఉద్యమకారుడు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కూమార్ హ్యాట్రిక్ ధీరుడని స్థానిక ఎంపిపి గుండగాని కవితా రాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అభివృద్ధి ప్రధాత స్నేహశీలి, ఆపద్భాంధవుడు ఎమ్మెల్యే కిషోర్ అని, అదేవిధంగా తండాలను గ్రామపంచాయితీలుగా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందని, గ్రామాల్లోని యువత క్రీడల్లో రాణించడానికి సొంత డబ్బుతో ఆర్థిక సహాయం అందించారని, దళిత ఆడబిడ్డలు విదేశీ విద్యకు వెళ్లేందుకు తన వంతుగా సహాయ సహకారాలు అందించారని పేర్కొన్నారు. ఏది ఏమైనా రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి
### – బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని



**కేతేపల్లి, జూలై 17(మనం న్యూస్):** గ్రామ పంచాయతీ కార్మికులందరి వేతనాలు పెంచి, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేతేపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న కార్మికులకు మద్దతు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా యాభై వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారు.పారిశుధ్య కార్మికులు, స్వీపర్లు,పంపు ఆపరేటర్లు,ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు బిల్ కలెక్టర్లు వివిధ కేటగిరిలో పనిచేస్తూన్నా పనికితగ్గ వేతనాలు రావడం లేదన్నారు.గ్రామపంచాయతీ సిబ్బందికి కేటగిరి వారిగా వేతనాలు నిర్వహించాలని,కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెం.51 తీసుకొచ్చి మల్టీ పర్పస్ విధానాన్ని అమలుచేస్తుంది.గ్రామంలో చెత్త చెదారం,జంతు కలేభరాలు,కుళ్ళిపోయిన శవాలను తొలగిస్తూ, మురికికాల్వలను శుభ్రం చేస్తూ, జీవితాంతం వెట్టి చాకిరి చేయాల్సి వస్తుంది. వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికులందరికీ కనీస వేతనం 19500/– రూ ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేసి, ఆరోగ్యభద్రత కల్పించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, సునీత,వంటపాక సుదర్శన్, సూరారపు నవీన్,వంటేపాక శివ,రాజు పారిశుద్ధ కార్మికులు సైదులు, తానేష్, కేశవులు, దిలీప్, గుర్వమ్మ, నరేందర్, జానయ్య, వెంకటేష్, వెంకటయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదవ విద్యావంతుల మండల అధ్యక్షులుగా అన్మంతుల కుమార్ యాదవ్



**ఆత్మకూరు(ఎం), జూలై 17 (మనం న్యూస్):** ఆత్మకూరు(ఎం) మండలం లోని కూరేళ్ల గ్రామానికి చెందిన అన్మంతుల కుమార్ యాదవ్ ను యాదవ విద్యావంతుల ఐక్యవేదిక మండల అధ్యక్షులు గా నియమిస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ప్రకటించారు. వారితో పాటు మండల ప్రధాన కార్యదర్శి ఏమిడాల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు సరిగళ్ల మహేష్ లను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ యాదవ విద్యార్థుల సంక్షేమం కోసం అందర్నీ ఐక్యం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అన్మంతుల కుమార్ యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పలకాని వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్, గుండబోయిన అయోధ్య యాదవ్, భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.